సాక్షి
రంగారెడ్డి
ఆదివారం । 23 । ఏప్రిల్ । 2023



### బీఎస్పీ సభాస్థలి పరిశీలన

హుడాకాంప్లెక్స్: బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, ఉత్తరప్రదేశ్ ఎంపీ రాంజీగౌతమ్ శనివారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మే 7న జరగనున్న బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు సాయి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### 9న మెగా జాబ్ మేళా

సాక్షి, సిటీబ్యూరో: శిల్పకళా వేదికగా మే 9న 101వ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నా మని హైస్ (హెచ్‌వైఎస్‌ఈ) ప్లేస్‌మెంట్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు మనేష్ కొండూరి తెలిపారు. మాదాపూర్ వేదికగా శనివారం హైస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 101వ మెగా జాబ్ మేళా పోస్ట ర్‌ను ఆవిష్కరించారు. అభ్యర్థులు 76750 56432, 72074 56432, 76749 56432, 77025 35577, 93925 79539లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

### రేపటినుంచి శిక్షణ శిబిరం

ఆమనగల్లు: మాడ్గులలోని ఎమ్మార్సీ భవన్‌లో ఈనెల 24 నుంచి శృతిలయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత వేసవి సంగీత, నృత్య శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్‌దాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ, లాజికల్ మ్యాథ్స్, యోగా నేర్పించడం జరుగుతుందన్నారు.

## న్యూస్‌రీల్

### కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం



సమావేశంలో పాల్గొన్న మహిళా నేతలు

మీర్‌పేట: బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు మహిళా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు జయమ్మ అన్నారు. మీర్‌పేట మందమల్లమ్మ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా మహిళా కాంగ్రెస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ప్రజల్లో రోజురోజుకూ పార్టీకి ఆదరణ పెరుగుతోందని, వచ్చే ఎన్నికల్లో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. మే 4, 5 తేదీల్లో జరిగబోయే ప్రియాంకగాంధీ బహిరంగ సభను మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి సదాలక్ష్మి, సుభాషిణి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రవెల్లి అరుణదేవి, జ్యోతి, ఉమ, మాధవి, రత్నకుమారి, నాగమణి, సుజాత, భాగ్యలక్ష్మి, మమత తదితరులు పాల్గొన్నారు.

### వీఓఏల సమస్యలను పరిష్కరించాలి



సమ్మెలో మాట్లాడుతున్న శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కవిత

కడ్తాల్: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీ వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐకేపీ వీఓఏ ఉద్యోగ సంఘం గౌరవ అధ్యక్షురాలు ఎస్వీ రమ, జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ బీ.కవిత డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో వీఓలు చేపట్టిన సమ్మెకు శనివారం వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు గడిచినా వీఓఏల సమస్యలు పరిష్కరించ లేదని విమర్శించారు. 19 ఏళ్లుగా నెలకు రూ.3,900 చాలీచాలని వేతనంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీఓఏలను వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పది లక్షల ఆరోగ్య బీమా సౌకర్యంతో పాటు, వీవోఏలకు సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని, అర్హులైన వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, జిల్లా సభ్యుడు కురుమయ్య, వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు జానకిరాములు, కార్యదర్శి వనిత, కోశాధికారి జంగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

షాద్‌నగర్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని మా కన్వెన్షన్ హాల్‌లో శనివారం తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ఏవీఎన్ రెడ్డి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల సంరక్షణ కోసం నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యలు పరిష్కరించే నేతకు పట్టం కట్టాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులంతా ఏకమై తనకు మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నేత శ్రీవర్ధన్‌రెడ్డి, ప్రముఖ కవి భాస్కరయోగి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్, అశోక్‌గౌడ్, అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, భూపాలచారి, వెంకటేశ్వరెడ్డి, మహేందర్‌రెడ్డి, వంశీకృష్ణ, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

# టార్గెట్ చేవెళ్ల

**గెలుపే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ**

- కొంచెం కష్టపడితే సీటు ఖాతాలో పడుతుందనే అంచనా..
- అందులో భాగంగానే చేవెళ్ల లోక్‌సభ స్థానంపై స్పెషల్ ఫోకస్
- నేటి అమిత్‌షా పర్యటన అనంతరం మరింత దూకుడు

సాక్షి, సిటీబ్యూరో: చేవెళ్ల లోక్‌సభ స్థానంపై భారతీయ జనతాపార్టీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. కొంచెం కష్టపడితే గెలిచే స్థానాల జాబితాలో ఉన్న ఈ నియోజకవర్గంలో పాగా వేసేందుకు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతోంది. హ్యాట్రిక్ విజయంతో కేంద్రంలో మరోసారి అధికారంలోకి రావాలని భావిస్తున్న అధిష్టానం ఇప్పటివరకు ఖాతా తెరవని స్థానాలపై గురిపెట్టి చేవెళ్లను టార్గెట్ చేసింది. గెలుపు వాకిట ఉన్నామన్న అంచనాలతో 'టార్గెట్ చేవెళ్ల' పేరుతో ముందుకు సాగుతోంది. పట్టణ ఓటర్లు, ఐటీ నిపుణులు, ఉద్యోగులు ఎక్కువగా ఉన్న రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం ఈ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోకి రావడం.. ఇక్కడ బీజేపీకి ప్రజాదరణ మెండుగా ఉండడం కలిసొచ్చే అంశంగా ఆ పార్టీ భావిస్తోంది. జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ముందు వరకు నామమాత్రంగా ఉన్న కమలనాథుల బలం ఆ తర్వాత పెరగడం, వలసలు కలిసి వస్తుండడంతో ప్రత్యర్థులకు సవాల్ విసిరే స్థాయికి చేరుకుంది. ఈ బలమే ఆసరాగా టార్గెట్ చేవెళ్లను పక్కాగా అమలుపరిచే కార్యాచరణ సిద్ధం చేసి ఏకంగా అమిత్‌షాను రంగంలోకి దింపింది.

**ఒట్టిదేం కాదు.. గట్టిదే**

చేవెళ్ల లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలో బీజేపీకి గట్టి పట్టుంది. గతంలో ఈ నియోజకవర్గం అత్యధిక ప్రాంతం హైదరాబాద్ లోక్‌సభ స్థానంలోకి వచ్చేది. దీంతో మజ్లిస్–బీజేపీ మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లు సాగేది. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం.. చేవెళ్ల కేంద్రంగా సగం గ్రామీణ, సగం పట్టణ ఓటర్లతో కూడిన అసెంబ్లీ సెగ్మెంట్లతో లోక్‌సభ నియోజకవర్గం ఏర్పడింది. మొత్తం ఓట్లలోనూ సింహభాగం పట్టణప్రాంతాల్లోనే ఉండడంతో కొంచెం శ్రమిస్తే ఆధిక్యత కనబరచడం పెద్ద కష్టం కాబోదని అంచనా వేస్తోంది. గత ఎన్నికల్లోనూ ఐటీ హబ్ ప్రాంతంలో కమలం పార్టీకి గణనీయంగా ఓట్లు వచ్చాయి. అనంతరం రాష్ట్రంలో చోటుచేసుకున్న రాజకీయ సమీకరణలతో పెను మార్పులు సంభవించాయి. హైదరాబాద్ మహానగరపాలక సంస్థ (జీహెచ్‌ఎంసీ) ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ వార్డులను కైవసం చేసుకుంది. రాజేంద్రనగర్, మహేశ్వరంలో పూర్తి డివిజన్లను వశం చేసుకున్న ఆ పార్టీ శేరిలింగంపల్లిలోనూ చెప్పుకోదగ్గ స్థానాల్లో పాగా వేసింది. అప్పటివరకు నామమాత్రంగా ఉన్న బీజేపీలోకి వలసలు పెరిగిపోవడంతో ప్రత్యర్థులకు సవాల్ విసిరే స్థాయికి చేరుకుంది.

**చేరికలతో ఊపు**

బల్దియా ఎన్నికల్లో మంచి ఫలితాలు రావడంతో ఇతర పార్టీల నుంచి కాషాయతీర్థం పుచ్చుకునే నేతల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. కాంగ్రెస్ నేతలు మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్, నేతలు రవికుమార్ యాదవ్, మురళీకృష్ణ బీజేపీలో చేరారు. వీరితోపాటు చోటామోటా నాయకులు కాషాయ కండువా కప్పుకోవడంతో బలీయశక్తిగా ఎదిగింది. ఈ క్రమంలోనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈ స్థానాన్ని గెలుచుకోవాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. మిషన్ –2024 పేరిట ఇప్పటివరకు ఖాతా తెరవని సెగ్మెంట్లలో జెండా ఎగురవేయాలని టార్గెట్ పెట్టుకున్న అధిష్టానం..ఆ జాబితాలోని చేవెళ్లపై కన్నేసింది.

**అమిత్ షా రాకతో..**

అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ 'పార్లమెంటరీ ప్రవాసీ యోజన' నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే ఈ నెల 23న (ఆదివారం) చేవెళ్లలో జరిగే భారీ బహిరంగసభకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా హాజరవుతున్నారు. ఈ విజయ్ సంకల్ప్ సభ ద్వారా కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్న ఆయన చేవెళ్ల లోక్‌సభ స్థానంలో పార్టీ పనితీరును కూడా సమీక్షించనున్నారు. అంతగా పట్టులేని గ్రామీణ ప్రాంతంలో హోంమంత్రి సభ నిర్వహించడం ద్వారా గ్రామీణ ఓటర్ల మద్దతు కూడగట్టుకోవాలనే అంచనాతో బీజేపీ ఉంది. వికారాబాద్, చేవెళ్ల, తాండూరు, పరిగి నుంచి భారీగా జనసమీకరణ చేయడం పార్టీకి టానిక్‌లా పనిచేస్తుందని భావిస్తోంది.



అమిత్‌షా సభ కోసం ఏర్పాట్లు



సభా స్థలిని పరిశీలిస్తున్న బీజేపీ నేతలు

### రాష్ట్రానికి ఏం చేశారు?

కేంద్రంపై మంత్రి సబితారెడ్డి ఫైర్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబిత, చిత్రంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

చేవెళ్ల: తొమ్మిదేళ్ల పాలనతో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా చేసిందా అని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం విభజన హామీల అమలు లేదు కాని సభలతో ఏం చెప్పాలనుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. చేవెళ్ల ప్రాంతంలో గతంలో నాయకులు సభలు పెట్టిన దానికి ఒక ప్రత్యేకత ఉండేదన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా ప్రాజెక్టు తీసుకురావటం కాని ఏదైనా కొత్త పథకానికి రూపకల్పన కానీ జరిగేదన్నారు. కేంద్రం ప్రభుత్వం ఈ ప్రాంతానికి గానీ రాష్ట్రానికి గానీ ఏం చేస్తామని చెప్పడానికి వస్తున్నారని ఆమె నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తున్నామని చెప్పడానికా.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇస్తామని చెప్పడానికా.. వీటిని కేంద్రం అమలు చేసేందుకు నిరాకరిస్తోందని ప్రజలకు చెప్పడానికా అని ఎద్దేవా చేశారు. రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ ఇవ్వమని అడిగితే ఇవ్వలేదని, ఐటీఐఆర్ ప్రాజెక్టు ఇవ్వలేదని, విభజన హామీలు తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారి కేసీఆర్‌ను విమర్శించటానికే తప్పితే ఒరగబెట్టిందేమీ లేదన్నారు. దమ్ముంటే కాళేశ్వరానికి జాతీయ హోదా కల్పిస్తామని ప్రకటించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య డిమాండ్ చేశారు. ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని, మూడోసారి కూడా భారీ మెజార్టీతో ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. సమావేశంలో ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ కె.శివప్రసాద్, నాయకులు ప్రభాకర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ బందోబస్తు

- అమిత్‌షా రాక నేపథ్యంలో శంషాబాద్ నుంచి చేవెళ్ల వరకు భారీ పోలీసు భద్రత
- చేవెళ్లకు నాలుగు వైపులా పార్కింగ్.. వాహనాల మళ్లింపు

సాక్షి, రంగారెడ్డిజిల్లా: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు చేవెళ్ల కేవీఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించే పార్లమెంటరీ ప్రవాస్ యోజన కార్యక్రమంలో ఆయన పాల్గొననున్న నేపథ్యంలో శనివారం మధ్యాహ్నమే ఎస్పీజీ బృందాలు సభాస్థలికి చేరుకున్నాయి. సభా వేదికను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. అమిత్‌షా పర్యటించే ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించాయి. ప్రధాన సభాస్థలి సహా కళాకారుల కోసం ఏర్పాటు చేసిన ప్రాంగణాలను పరిశీలించారు. సభకు హాజరయ్యే కార్యకర్తలు, అభిమానులు కూర్చొనేందుకు ముప్పైవేలకుపైగా కుర్చీలను సర్దుబాటు చేశారు. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి సహా పలువురు నేతలు నాలుగు రోజుల నుంచి పూర్తిగా అక్కడే మకాం వేశారు. సుమారు గంట పాటు అమిత్‌షా చేవెళ్లలో ఉండనున్నారు. కేంద్ర మంత్రులతో పాటు బీజేపీ రాష్ట్రస్థాయి నేతలంతా సభకు తరలిరానుండటంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శంషాబాద్ మొదలు చేవెళ్ల వరకు దారి పొడవునా మోహరించనున్నారు. షాద్‌నగర్, షాబాద్‌ల నుంచి వచ్చే వాహనాలకు అదే మార్గంలో, హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను చేవెళ్లకు ముందే, వికారాబాద్ నుంచి వచ్చే వాహనాలను పట్టణానికి బయటే నిలిపివేయనున్నారు. కార్యకర్తలతో వచ్చిన వాహనాలు సభాస్థలికి సమీపంలో ఆయా మార్గాల్లో ఏర్పాటు చేసిన ఖాళీ స్థలాల్లో పార్కింగ్ చేయాల్సి ఉంది.

**ట్రాఫిక్ ఆంక్షలు**

రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖులంతా మొయినాబాద్, చేవెళ్ల, వికారాబాద్ పరిసరాల్లోనే ఫాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో వారంతా హైదరాబాద్ నుంచి బయలుదేరి ఫాం హౌస్‌లకు చేరుకోనున్నారు. ఈ సమయంలో బీజాపూర్‌జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పెరగనున్నాయి. సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గాల ముఖ్య నేతలంతా సభకు తరలిరానున్నారు. వీరి వాహనాలతో పాటు కార్యకర్తల వాహనాలతో ఈ మార్గం రద్దీగా మారనుంది. ఈ నేపథ్యంలో సాధారణ వాహనాలకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 8 గంటల వరకు నార్సింగి, రాజేంద్రనగర్, చేవెళ్ల పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హైదరాబాద్ నుంచి చేవెళ్ల, వికారాబాద్ వైపు వచ్చే వాహనాలను టిప్పుఖాన్ బ్రిడ్జి నుంచి నార్సింగి, శంకర్‌పల్లి, పర్వేద ఎక్స్ రోడ్, ఆలూరు మీదుగా వికారాబాద్‌కు మళ్లించారు. శంషాబాద్, రాజేంద్రనగర్, ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ 18 నుంచి వచ్చే వాహనాలను సీబీఐటీ జంక్షన్, శంకర్ పల్లి, ఎంకెపల్లి ఎక్స్‌రోడ్ మీదుగా చేవెళ్లవైపు డైవర్ట్ చేశారు. వికారాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వచ్చే వాహనాలను ఆలూరు నుంచి నగరానికి మళ్లించనున్నారు.

# నిరుద్యోగులకు మొండిచేయి



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేతలు

- బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు
- టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో ఖాళీలను భర్తీ చేయకుండా నిరుద్యోగులకు బీఆర్‌ఎస్ సర్కార్ మొండి చేయి చూపిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు. ఈనెల 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిరుద్యోగ మిలియన్ మార్చ్ నేపథ్యంలో శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయకుమార్ ఆధ్వర్యంలో షాద్‌నగర్, కల్వకుర్తి నియోజకవర్గాల ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్రం సిద్ధిస్తే ఉద్యోగాలు, నీళ్లు, నియామకాలు వస్తాయని ఎంతో మంది నిరుద్యోగులు ప్రాణాలను లెక్క చేయకుండా ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. సుమారు 1,200 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఎంతో మంది నిరుద్యోగులు ఎప్పుడు ఉద్యోగాలు వస్తాయా, తమ బతుకులు ఎప్పుడు బాగుపడతాయా అని ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో 30లక్షల మంది నిరుద్యోగుల బతుకులు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో మంత్రి కేటీఆర్ పాత్ర ఉందని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలని, పరీక్ష రాసిన నిరుద్యోగులకు రూ.లక్ష చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. పార్టీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ మిలియన్ మార్చ్‌కు నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, కక్కునూరి వెంకటేశ్ గుప్తా, దేపల్లి అశోక్‌గౌడ్, అందెబాబయ్య, మిథున్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నర్సింహగౌడ్, కృష్ణారెడ్డి, మనోహర్‌రెడ్డి, వంశీకృష్ణ, ఇస్నాతి శ్రీనివాస్, మల్చలం మురళి పాల్గొన్నారు.



**భక్తిశ్రద్ధలతో రంజాన్**

పహాడీషరీఫ్: రంజాన్ సందర్భంగా శనివారం వాదే ముస్తఫా ఈద్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు (ఇన్ సెట్‌లో) చిన్నారికి చాక్లెట్ అందజేస్తున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

# కుక్కలదాడిలో వృద్ధురాలికి గాయాలు


గాయపడిన వృద్ధురాలు

కొత్తూరు: ఆరుబయట నిద్రిస్తున్న ఓ వృద్ధురాలిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ ఘటన మండలంలోని మల్లాపూర్‌తండాలో శనివారం చోటు చేసుకుంది. తండావాసుల వివరాల ప్రకారం.. తండాకు చెందిన జగ్గి(61) రోజు మాదిరిగానే తన ఇంటి ముందు చాపపై పడుకుంది. తెల్లవారు జామున రెండు కుక్కలు ఆమెపై దాడిచేశాయి. వృద్ధురాలి అరుపులకు కుటుంబ సభ్యులు బయటకు వచ్చి కుక్కలను తరమడంతో ప్రమాదం తప్పింది. అనంతరం కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలిని కొత్తూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. తండాలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని తండావాసులు కోరుతున్నారు.

# రావిచెడ్‌లో 11 గొర్రెలు మృతి


గొర్రెల పెంపకం దారుడికి ఆర్థిక సాయం చేస్తున్న ఎంపీటీసీ గోపాల్

కడ్తాల్: కుక్కల దాడిలో 11 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన మండల పరిధిలోని రావిచెడ్‌లో చోటుచేసుకుంది. కొత్తపల్లి యాదయ్యకు చెందిన గొర్రెల మందపై శనివారం తెల్లవారు జామున కుక్కలు దాడి చేయడంతో 11 గొర్రెలు మృతిచెందాయి. మరో 15 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. రూ.లక్షన్నరకు పైగా నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. సమాచారం అందుకున్న స్థానిక ఎంపీటీసీ గోపాల్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతుకు రూ.5 వేలు సాయం అందించారు. ప్రభుత్వ పరంగా సాయం అందిచేందుకు కృషి చేస్తామని భాదిత రైతుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి రాజేశ్ మల్లేశ్ యాదవ్, బీరప్ప, రాంచందర్, వెంకటయ్య, యాదయ్య, శివలింగం, కృష్ణ, మహేశ్, సాయికుమార్ ఉన్నారు.

# రాష్ట్రంలో నూనెల ఉత్పత్తి భేష్

**రైస్ బ్రాన్ ఆయిల్‌పై అంతర్జాతీయ సదస్సులో జయేష్ రంజన్**




సాక్షి, సిటీబ్యూరో: ఎడిబుల్ ఆయిల్స్ ఉత్పత్తిలో తెలంగాణ దూసుకుపోతోందని ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగ మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం నిరంతరం దృష్టి సారిస్తోందని తెలిపారు. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రైస్ బ్రాన్ ఆయిల్ (ఐఏఆర్‌బీఓ), ది సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌ఈఏ) సంయుక్త ఆధ్వర్యంలో 'రైస్ బ్రాన్ ఆయిల్ (ఐసీఆర్‌బీఓ)–2023' పై శనివారం 7వ అంతర్జాతీయ సదస్సును నగరంలోని మారియట్ హోటల్‌లో నిర్వహించారు. రైస్ బ్రాన్ ఆయిల్ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహిస్తున్న 500 మందికి పైగా ప్రతినిధులు, రైస్ బ్రాన్ ఆయిల్ ఉత్పత్తి చేసే దేశాలైన చైనా, థాయ్‌లాండ్, జపాన్, వియత్నాం, బంగ్లాదేశ్ తదితర దేశాల నుంచి అంతర్జాతీయ ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ బడ్జెట్లో 60 శాతం వ్యవసాయ వృద్ధికే కేటాయిస్తున్నామని, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనాల కోసం రైతుబంధు, రైతు బీమాలతో తోడ్పడుతున్నామని చెప్పారు. పరిశోధనాభివృద్ధి కోసం అగ్రి యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, ఎల్లప్పుడూ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ సాగు కోసం సుమారు 20 లక్షల హెక్టార్ల భూమిని బదిలీ చేశామని, దీనితో తెలంగాణ అతిపెద్ద నూనెల ఉత్పత్తి కేంద్రంగా మారుతుందని అన్నారు. తెలంగాణలో ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేయడంతో పాటు వృద్ధికి మౌలిక సదుపాయాలను అందిస్తున్నామన్నారు. దేశంలో నూనెల దిగుమతి ఎక్కువగా ఉందని, ఈ క్రమంలో దేశీయ నూనెల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కొన్ని ఎడిబుల్ ఆయిల్స్ ఎక్సైజ్ సుంకాలను పెంచుతోందని ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ సెక్రటరీ కమల వర్ధనరావు తెలిపారు. భారీ సామర్థ్యంతో రైస్ బ్రాన్ ఆయిల్ ఈ అంతరాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని అన్నారు. సదస్సులో రైస్ బ్రాన్ ఆయిల్ పరిశోధనలో విశేష కృషి చేసిన వారికి జీవిత సాఫల్య పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐఏఆర్‌బీఓ అధ్యక్షులు అశోక్ సేథియా, జనరల్ సెక్రటరీ డా.బీ.వీ.మెహతా, ఎస్‌ఈఏ భారత్ అధ్యక్షులు అజయ్, కన్వీనర్ డా.ప్రబోధ్ హల్దే పాల్గొన్నారు.

# స్కూటీ అదుపుతప్పి ఒకరి మృతి


కంజర్ల జయాకర్ (ఫైల్)

మొయినాబాద్: స్కూటీ అదుపుతప్పిన ఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మొయినాబాద్‌కు చెందిన కంజర్ల జయాకర్(50) చిలుకూరు రెవెన్యూలో ఉన్న గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకుని స్కూటీపై ఇంటికి వెళ్తుండగా జాతీయ రహదారిపై అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో జయాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని స్థానిక ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సాక్షి సండే క్లాసిఫైడ్స్

**Education**

**MUSIC & DANCE**

■ సాయి నృత్య తరంగిణి లో ఏప్రిల్ 27–మే 31 వరకు అన్నమాచార్య, రామదాసు, పురందర దాసు కీర్తల సంగీతం శిక్షణ ఆన్‌లైన్‌క్లాసులు. Dir. K.N. రాజేశ్వరి ని సంప్ర: 9032559938 [H-796843]

**Real Estate**

■ We buy Old DTCP & HMDA Resale Plots in maheshwaram, Peddagolconda, Nagaram, Tukkuguda, Kandukur, Shamshabad. Ph :9908224832 [HA-1673]

■ Chance to Invest HMDA, YTDA, DTCP approved Farm Plots @ N-H Way, ORR & RRR Near upcoming IT, Pharma, Tourism, Textile & Manufacturing Zones EMI Bank Loan & Free regn available. Ph: 7799195959 [H-797620]

**BUILDING & CONSTRUCTION**

■ BUILDING & CONSTRUCTION, 1500/- For Sft కస్టమర్‌కి చాయిస్‌తో 100% వాస్తుతో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్రదించండి: 7032495920. [H-797511]

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. 100% వాస్తు క్వాలిటీ మెటీరియల్‌తో 20 సం॥ అనుభవం గల ఇంజనీర్లు, మేస్త్రీలు మీ బడ్జెట్‌లో కట్టి ఇవ్వబడును. Ph: 7386082969 [H-781601]

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతితక్కువ SFT రేట్లలో(1500+1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్: 9676804219 [G-6734]

■ Construct ur Dream House with Good Quality Material at Reasonable Price as per Vastu in and Around Hyd. Call for Best Price@9666009005 [H-793414]

**COMMERCIAL**

■ Commercial Space @ Dilsukh Nagar Close to Metro. 1st Flr. 1350 sft. Ample Park. Suitable Offices / Institutes. Ph :9849674801. [H-793667]

■ Commericial Building for Sale G+2, Pent House 97Sq. yds East Face 2 Side Road, Gandhi Nagar, Contact: 7995105963 [H-796887]

**FARM HOUSES**

■ మోకిల దగ్గరలో చెర్లగూడెం గ్రామంలో ఇల్లు నిర్మించుకొనుటకు వీలుగా ఉన్న ఫామ్‌హౌస్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్. ఫోన్ : 9885861116, 8885861116 [H-793666]

**FLAT FOR SALE**

■ LAUNCHING OFFER: రూ. 3లక్షలకే 18 లక్షల విలువ గల 1050Sft. గల 2BHK Flat సొంతం చేసుకోండి. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి Temple నుండి 2కి.మీ. మాత్రమే. ఫోన్: 9948525151, 6262838353 మార్కెటింగ్ కు ఏజెంట్లు కావలెను. [HA-3176]

■ 2BHK Flat 1055 Sqft. 1st Floor, E/F, (Fully Furnished), Car Parking Location: PJR Road, Chandanagar, Ph :9573598485, 9573347351. [H-793676]

■ Himayat Nagar New Flats 5th Flr. 2BHK (1070Sft.) @ 1.20Cr. 3BHK (1460Sft.) @ 1.60Cr. 3/4 BHK (2600 Sft.) @ 2.70Cr. Ph : 7207853343 [HA-93115]

■ 1719Sft. 3BHK Near Deer Park, Hayath Nagar Contact Details : 9348586855, 9441268686 [H-793670]

■ 3BHK Flat (1645 sft) for Sale at Laxminagar Colony, Saidabad, Premium Interiors, fully Furnished Contact : 8332805793 [WB-2032]

■ Sainathpuram Opp: D-Mart 2BHK Sale @ 27L Only. 1100 sft. East Face. 2nd Floor, 100% Vastu. Genuine Buyers only. Ph: 9989133427. [H-793669]

■ 3BHK New Deluxe Flats, Each Floor 1 Flat, 1800 Sft. N/F, Opp. Vijetha Theater, Mothinagar. Ph : 9160366699, 9397683438, 8125875699 [H-793663]

■ 1719Sft. 3BHK Near Deer Park, Hayath Nagar Contact Details : 9348586855, 9441268686 [H-793661]

■ Neredmet, Near Ramakrishna Puram MMTS Rly. Stn. 2&3 BHK DLX Flats, Occupation 5 Months, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865. [HA-92942]

■ Jeedimetla, TSIIC Colony, Shapur Elite County, 2&3 BHK, 1000sft-1550Sft, GYM, Function Hall, Play Area, Ready to Occupy 8790738313, 8008813256. [H-781568]

■ Filmnagar : 3 BHK (1500 S.ft) Flat for Sale in Sai Castle, 1st floor with all amenities. Prime Areya. Rs. 90 Lakhs. ✆ 93471 15677 [B-813]

**FOR SALE**

■ బెస్ట్ డీల్, అర్జెంట్ సేల్, 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, జకనాలపల్లి గ్రామం, ఆమనగల్‌కు నైరుతి (Southwest), RRR నుండి 10కి.మీ. WhatsApp 61-402942157 (ఆస్ట్రేలియా) / 9948963187 (హైదరాబాద్) [WB-3422]

**HOUSE FOR SALE**

■ బండ్లగూడ జాగీర్ కిస్మత్‌పూర్, యాదాద్రి కాలనీ 140గా॥లు. ఇండి పెండెంట్ ఇల్లు (G+1, E/F 40Ft. Road) Rs. 1.65Cr. అమ్మకమునకు కలదు. గండిపేట (మం), రంగారెడ్డి (జిల్లా), ఫోన్ : 8008843371, 8555919283 [H-792867]

■ New INDP హౌస్, సౌత్‌ఫేస్ 86Sqyds G+1, 1500SFT, బిల్టప్‌ఏరియా, రాయింటాకాలని పీర్జాదిగూడ, ఉప్పల్, బ్యాంక్‌లోన్ కలదు, 70 Lakhs Negotiable Ph: 9949207173/ 7993725351 [H-797619]

■ Meerpet Tirumala Hills, G+1 S/F 100Yds. 2BHK 2 Indp.Houses for Sale. Rs.85 Lakhs. Contact : 939211 4455, 905911 4455. [H-793671]

■ Rampally, Near Infosys, Pocharam 188 Villas on 10acres.Ready to Occupy Last Few Villas available for Sale Gated Community. Ph: 9700554544 [H-797575]

■ Nadergul Ashok Reddy Colony, G+1, 100Yds, 25Ft Road, 4 Houses, 1St Flr. 1BHK, 2nd Flr. 2BHK, E/W/F For Sale. Rs. 75 Lakhs. Ph : 9652486977 [H-793672]

■ Dr. AS Rao Nagar, Sainath Puram, G+1 Indp. Duplex House, 111 Sq.yds 2BHK, South Face, 15 years Old House Ready to Occupy. 92 Lacs. Fix. Ph : 7901566661, 7901430444. [H-781604]

■ Independent Houes G+1, E/F, 150 Sq.yds, 14 yrs Old with Bank Loan, Rents 24000 per Month. At Mallapur-Nacharam. Ph: 9948404499. [H-793664]

**GAJWEL - JAGADEVPUR**
**Land for sale 2 Acres 46 Lakhs/Acre Near Now Proposed RRR Vattipally (Village) Jagadevpur (Mandal)**
**Call: 9505056295**

■ Residencial Independent Houes G+1, 200 Sq.yds west facing 30ft. Road for Sale at Puppalaguda Manikonda near Golden Temple (Price Inr 2.5 Cr, Slightly Negotiable) Contact: Owner: 9553106154 [H-793662]

■ Dilsukhnagar, Sri Krishna Nagar Near Saibaba Temple 81 sq.yds N/E G+3 Independent House For Sale. Contact: 9849791463 / 6281752507 [H-781463]

■ Gandhinagar Triplex House 223 S/Yds Fully Furnished Excellent Interiors, Home theatre, Internal Lift. 7032239023 [HA-92889]

**LAND FOR SALE**

■ నారాయణఖేడ్‌లో మెగా ఫామ్‌లాండ్ గుంట కేవలం 1.3లక్షలు, పాస్‌బుక్ రైతుబంధు+బీమా కలవు. 10 రోజులలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి 1 గ్రాం గోల్డ్ కాయిన్ ఫ్రీ+ ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫోన్ : 8985740240 [H-797456]

■ వంద ఫీట్ల డబుల్ రోడ్డుకు రెండవ ప్లాటు, ఈస్ట్ ఫేసింగ్ & పార్కుకు ఆనుకొని 240 చ॥గజాల HMDA ప్లాటు అమ్మబడును. @ మహేశ్వరం. గజం : 9000/-, ఫోన్ : 9966521191 [H-797523]

■ మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్సాన్ పల్లి, అమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుక్కుగూడలో ప్లాట్లు, వ్యవసాయ భూములు & రీసేల్ ప్లాట్లు అమ్మబడును. & కొనబడును. ఫోన్: 9177887748 [H-792854]

■ 22 Acres Land For Sale Near NH-161AA & NH-65, at Palapanur Village, Ismailkhanpet Mandal, Backside of IIT Kandi, 18Kms to Patancheru. Ph : 8658915995. [HA-93117]

■ 15 acres Prime Land. Warangal Highway, Near Aleru, Jeedikal. With in Yadadri Temple Circuit, Clear Title. Cont : 9393309801, 79938 81194. [H-781657]

**LEASE / RENT**

■ OFFICE For LEASE / RENT 2nd Floor 1224 sft near Noma Sai Shakti Nagar Colony Mallapur Ph : 8019579134. [H-796845]

**PLOT FOR SALE**

■ బడేరా చౌరస్తా పెట్రోల్‌పంపు ఎదురుగా వందమీటర్ల దూరంలో 150 చ॥గ॥ల ప్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర. ఫోన్ : 9912220853 [H-1222091]

■ రంజాన్/అక్షయ్ తృతీయ ఆఫర్ బెంగుళూరు హైవే @ షాద్‌నగర్ & ముంబై, హైవే ఫేసింగ్ @ సదాశివపేట్ DTCP అప్రూవ్ హౌసింగ్ ప్లాట్లు విత్ LP.No. స్పా.రి. ఫోన్ : 9966752929. [H-793418]

■ ప్లాట్ ఫర్ సేల్: షాద్‌నగర్, పాలేపల్లి SEZ రూ. 4000/- చ.గ. DTCP సదాశివపేట్ ఎంప్లాయ్‌మెంట్ జోన్ 10000 చ.గ. భువనగిరి Nr కలెక్టరేట్ YTDA మేడ్చల్, తూప్రాన్ HMDA ఆల్ ఫుల్ డెవలప్డ్ ప్లాట్స్. ఫోన్ : 900050099. [HA-10731]

■ షాద్‌నగర్@రాజాపూర్ దగ్గర,0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల EMI తో అన్ని డెవలప్‌మెంట్స్ 147 గజాలMUDA=(HMDA) లేఔట్‌లో ఓపెన్ Plots కలవు.ఫ్రీ సైట్ విజిట్. ఫోన్: 9849695027. [HA-63]

■ బెంగుళూరు హైవే కొత్తూరు నందు HMDA ప్లాట్లు మరియు బాలానగర్ నందు DTCP ప్లాట్లు బ్యాంక్‌లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 9963632267 [G-3069]

■ గజం 7499/- & 1399/- DTCP ప్లాట్లు @ షాద్‌నగర్, *ICONIC INFRA RRR కౌంటీ చౌటుప్పల్- వలిగొండ 100 ft. రోడ్డు HMDA లేఔట్ ప్లాట్లు స్పాట్ రిజి. సంప్ర: 7702441834 [H-797659]

■ JB Infra : విజయవాడ హైవే ఫేసింగ్ చౌటుప్పల్‌లో High రిటర్న్స్ DTCP ప్లాట్స్ @ 8500/- to 13000/-. RRR దగ్గరగా సాగర్ హైవేలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 94914 87423 [B-698]

■ కేవలం, గజం రూ. 7500/- మాత్రమే, బెంగళూరు హైవేకి దగ్గరలో DTCP@ షాద్‌నగర్, రాజాపూర్ గజం, 15,000/-, HMDA మహేశ్వరం లిమిటెడ్ ప్లాట్స్ మాత్రమే (స్పాట్ రిజిస్ట్రేషన్) 9032922944. [H-797654]

■ గ॥ 4500/- మాత్రమే 900 ఇండస్ట్రీస్‌తో రూపు దిద్దుకుంటున్న APIIC విజయవాడ, మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌కి 0.5 కి.మీ. దూరంలో ✆ 97053 53666, 97048 01137 [B-1165874]

■ VJA బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో గన్నవరం, బందరురోడ్డు, కంచికచర్ల శ్రీ గంధం మొక్కలతో ఇళ్ల ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి11,000/-వరకు. సంప్ర: 99668 71039 [B-12]

■ 16 పండ్ల మొక్కలతో 121 గజాల ఫామ్ ప్లాట్స్ 100 ప్లాట్లకు 100 బహుమతులు మరియు అక్షయ తృతీయ సందర్భంగా 1 గ్రా॥ బంగారం గెలుపొందే అవకాశం. సంప్ర॥ 9700518878, 9154047151. [WA-6955]

■ Vanasthalipuram Snehamai Colony, 263 Sq.Yds. E/F, GHMC, LRS Approved Plot for Sale. Ph: 7702500556. [H-793673]

■ Nadergul : East Fasing 4 Plots for Sale. Each 120 Sq.yards. Ready to Construction. Rs. 22,000/- per Sq.yard ✆ 93984 58706 [B-812]

■ ORR Pedda Golkonda R1 Zone 2400 yards Facing 150 Feet Road 10000 per Yard. Brokers Excuse Contact : 9704066668 [HA-6130]

■ HMDA & DTCP Approved Layouts In Sangareddy, Starting @ Just 10999/- Beside ORR Exit Point Near Kondapur, Farmland in Shankarpalli @ 8000/- Cont.: 9959556411, 7207700305 [H-781471]

■ HMDA Final Approved Residential Premium Villa & Villa Plots Luxury, Bank Approved Gated Community, Entire Layout Compound Wall, 100 Feet Road Facing with all amenities on Tellapur to Shankarpally Main Road, Near Financial District, Hyderabad, Plot Sizes 183 to 600 Sq. yards. Ph: 9948082907/8, 8886770068 WhatsApp/SMS Only. [HA-29397]

**TO-LET**

■ Bowrampet Nature City E/F, 4BHk Villa (Lift Available) Gated Community Near ORR Exit 5, Opp: Creek & Laurus Schools. Ph : 8106396178. [H-793674]

**Services**

**ABDHIKAMULU**

■ పంచాక్షరీ సేవా గృహము, ఆబ్ధిక, మాసిక, సంవత్సరీకములు, పూర్వ అపరములు బ్రాహ్మణ వసతి భోజనంతో విడివిడిగా కాంట్రాక్టు పద్ధతిలో శాస్త్రోక్తంగా జరిపించ బడును లేదా మీ బ్రాహ్మణులతో కార్యక్రమము చేయించుకొనుటకు వసతి అతి తక్కువ ధరలో ఇవ్వగలము, పద్మాకాలనీ, నల్లకుంట. ఫోన్: 7386868262, 9515130016. [H-781658]

**BEAUTY CARE**

■ Wanted Beauticians, Helper, Ladies Beauty Parlour, Sai Temple Road, Punjagutta, Hyderabad. Ph : 9966922113, 04023392840 [H-793475]

**BUSINESS SERVICE**

■ మీ బంగారంపై (92%) బ్యాంకుల్లో గానీ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నచో మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) సంప్ర : 8247630166 [H-797664]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797511]

**FOR SALE**

■ మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న చెక్క గానుగ మిషన్లు అమ్మకానికి గలవు ఫోన్ : 9989709898, 7416209918 [H-781175]

**INSURANCE**

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10725]

**MARRIAGE BUREAU**

■ మీ జీవితాంతం తోడుంటారనుకున్న మీ జీవిత భాగస్వామి దూరమయ్యారని చింతించకండి. మీ జీవితంలో వెలుగులు నింపడానికై 1వ, 2వ అన్ని కులాల వివాహ సంబంధాలకై సంప్ర॥ 8341220970 [K-1219813]

**HOME NEEDS**

**PEST CONTROL**

■ Reddorkyns Pest Control: ఫోన్: 99899561 52, కాక్రోచ్ జెల్ రూ. 599/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనెటీగలు, దోమలు, Covid Sanitization. [HA-93007]

**PERSONAL CARE**

**LOST**

■ I, Narra Anil Reddy, S/o. Sri. Narra Raghava Reddy, R/o. H.No. 1022, Kalasiguda, Risala Bazar, Bollarum, Secunderabad. T.S.-500010, I Lost my Passport No. K9107784. If any found please Call: 9347906976 [H-781605]

**OLD AGE HOME**

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-781606]

**TOURS & TRAVELS**

■ చార్‌ధామ్ యాత్ర 15రో, 12యా, మే10, మానస సరోవరం యాత్ర 15రో, జూన్ 27, అమర్‌నాథ్ యాత్ర 10రో 12 యాత్రలు జూలై 9, టిఫిన్ భోజనం, వసతి తో 1 గ్రామ్ గోల్డ్ ఫ్రీ. ఫోన్ : 6304230161, 9493652100 [H-796773]

■ 12/5/23 రామేశ్వరం, శ్రీరంగం, కన్యాకుమారి, 22యా॥, 10రో॥, 20/5/23 చార్‌ధాం యాత్ర, 8/6/23 కాశీలో 9ది॥, 13రో॥, 9/6/23 శ్రీలంక యాత్ర, 15/11/23 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు, 35 యా॥ 17రో॥ సంప్ర: భాస్కరరావు, ఫోన్ : 9848486847 [H-793549]

■ ఏప్రిల్‌లో 4 జ్యోతిర్లింగాలు, మహారాష్ట్ర, కొల్హాపూర్, షిర్డి, 7రో, మే-20 చార్‌ధామ్. జూన్-4 శ్రీలంక 8రో, జూన్-14 ఉజ్జయిని, సోమనాథ్ 11రో, జూన్-29 కాశీలో 9ది. జంగం గ్రావత్ స్వామి, ఫోన్:9704841370 [HA-10390]

■ S.V.Tours & Travels చార్‌దామ్, వైష్ణోదేవి, అమర్‌నాథ్, తమిళనాడు, 5 రోజులు/ కర్ణాటక, అస్సాం, కాల్: రానాజీ: Ph: 6301578513, 7997819622 [H-793630]

■ సాయి టూర్స్ రామేశ్వరం, కన్యాకుమారి, మధురై పళని ఏప్రిల్ 23, మే 20, మహారాష్ట్ర అష్టగణపతులు, షిరిడీ, కొల్హాపూర్ జూన్ 12. గుజరాత్ టూర్ 21 జూన్. ఫోన్ :9848664831. [H-781466]

**Wanted**

■ CM హోమ్‌కేర్ సర్వీస్: బేబికేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు. 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డైవర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-797524]

■ సురభి నిలయం గురించి ఇంటి దగ్గర ఉండి లేదా ఫీల్డ్ వర్క్ చేస్తూ ప్రచారం చేసి 10000/- నుండి 30000/-లు ఆదాయం మరియు 10000/-ల నుండి అంచలంచెలుగా కావలసిన వారు 1000000/-ల అప్పు సదుపాయము తో చేయగోరు స్త్రీ/పు॥లు పూర్తి వివరములకు వాట్సాప్ మెసేజ్ పంపండి 9502907465 [H-781662]

**URGENT REQUIREMENT**
**SHRIRAM Wanted Relationship Executives for Shriram Finance Ltd., Qual: Inter/Graduate/PG, Age: 21-27 Yrs, Exp: 0-4 Yrs/Freshers, Job Loc: Hyd, Chevella, Tandur, Interview Date: 25.04.2023 ( come with certificate photocopy), At: Maspack House, Beside: St. Ann's School, Tarnaka, Sec'bad. Cont: 9059195254, 8008974006**

■ బేబీకేర్, పేషెంట్ కేర్, ఇంటిపని, వంటపని చేయుటకు అర్జెంటుగా కావలెను & అర్జెంటుగా క్యాషియర్ కా॥ జీతం: 15-25వేలు, రూం+మీల్స్ ఫ్రీ, 24/7, 12,8,4Hrs. ఫోన్:8019315552, 7702362998 [HA-29411]

■ చైతన్యపురి మెట్రో స్టేషన్ దగ్గరలో Forbes Cafe and Restaurent కు లేడీ వెయిటర్ మరియు క్లీనింగ్ కొరకు లేడీస్ కావలెను. Qly: 10th to Inter ఫోన్: 8499994201, 8019250096 [HA-3428]

■ S.R. నగర్ లో భర్త వాచ్‌మెన్ గా, భార్య ఇంటిపని మరియు వంటపని చేయుటకు భార్యాభర్తలు కావలెను. వయసు: 40 లోపు. జీతం: 20,000+ వసతి కలవు. ఫోన్ : 9885853263 [H-781575]

■ RTC క్రాస్ రోడ్డు గాంధీనగర్ బాయ్స్ హాస్టల్ లో హౌస్ కీపింగ్ (ఊడ్చుటకు, తుడ్చుటకు) చేయుటకు స్త్రీ, పురుషులు భార్యాభర్తలు కావలెను. మంచి జీతం+ ఫ్రీ వసతి+ భోజనం. ఫోన్ : 9949338350 [H-781659]

■ శ్రీ లక్ష్మీ హోంకేర్: HYDలో వృద్ధులకు పేషంట్లకు సేవ చేయుటకు బేబికేర్ ఇంటి /వంటపని స్త్రీ/పు కావలెను. జీతం: 16-18వేలు, రూం+ మీల్స్ ఫ్రీ. 9347148051 [G-550]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888 [H-793416]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10726]

■ JNTU ఏరియాలో హౌస్‌కీపింగ్ చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. Shift Time 10 am to 8 pm, 10hrs. జీ: 12,000/- 4 Week Off, ESI, PF. కలదు ఫోన్: 9059191071 [H-796841]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-797573]

■ 24గం॥ ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట, బేబి కేర్, వృద్ధుల సేవ చేయుటకు అర్జెంటుగా 18-50సం॥ లోపు అనుభవం ఉన్నా / లేకున్నా స్త్రీ /పు కా. జీతం: 15-18వేలు, రూం+భోజనం ఫ్రీ. 8398165519 [H-797570]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు ఫ్లెక్సీ ఆపరేటర్స్ & DTP, ఆపరేటర్స్ & హెల్పర్స్, Only జెంట్స్ కావలెను. Age: 18-35 సం॥లోపు, సికింద్రాబాద్. ఫోన్: 9705575608, 8886024602 [H-793411]

■ 100 లీలాండ్ మరియు టాటా వెహికల్స్ మెయింటెన్ చేయుటకు 10 సం॥ అనుభవం గల మేనేజర్ మరియు మెకానిక్ కావలెను. మంచి జీతం+వసతి. సెల్: 9704894555. [K-1219984]

■ పర్మినెంట్ జాబ్స్. ప్రముఖ సంస్థ నందు డేటా ఎంట్రీ ఆపరేటర్స్, సూపర్‌వైజర్, క్లర్క్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. Qul: 5 to డిగ్రీ, జీతం: 15000 to 35000 ఫోన్ : 9440828190 [HA-6127]

■ హైదరాబాద్ లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో HMDA/DTCP లేఔట్‌లో ఓపెన్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్లు కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. ఫోన్ : 9491649333. [HA-54]

■ ఇంటర్‌మీడియట్ కాలేజీలో పని చేయుచున్న లెక్చరర్లు, స్టాఫ్, స్కూల్ టీచర్లు, PRO's సంప్రదించగలరు. సెల్ : 78426 66755 [B-72]

■ కావలెను : షాద్‌నగర్‌లోని పౌల్ట్రీఫార్మ్ ఆఫీస్‌లో పని చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం, డిగ్రీ చేసిన యువతీ యువకులు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9000106666, 9848139082. [J-1389]

■ చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గం. డ్యూటీకి అన్ని కటింగులు పోను రూ. 16,000/- చేతికి ఇవ్వబడును. సంప్ర॥ ✆ 97053 59007. [B-752834]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్ ఆయాలు, భార్యా భర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901 [HA-10733]

■ ఖమ్మంలో నూతనంగా ప్రారంభిస్తున్న హోటల్ నందు పని చేయుటకు టిఫిన్ మాస్టర్, చైనీస్ మాస్టర్ మరియు అసిస్టెంట్ వెంటనే కావలెను. వివరాలకు సంప్ర. 99499 11636. [M-1190725]

■ సెక్యూరిటీ గార్డ్స్ : మియాపూర్, అమీన్‌పూర్, బొరంపేట్, నిజాంపేట్, బాచుపల్లి ఏరియాలలో కావలెను. డ్యూటీ : 12 గంటలు, మంచి జీతం + భోజనం + వసతి ✆ 99890 65886 / 88973 55533 [B-816]

■ Getgrad Global Educational Consultancy Wanted Following Positions. (1) Telecallers (Female) (2) Abroad Ms Counsellor with Communication Skills & Computer Knowldege (Female) 3) marketing Executive (Male) Contact: 9440071826 [HA-93120]

■ Wanted Experience Car Driver preferred nearby Jubileehills area Jagadesh Reddy. Ph : 9348191122 Contact Timings : 10AM To 5PM. [HA-2695]

■ Urgently Required Experienced Male/Female Accountant, with Good Communication Skills at Cherlapally, Ph : 9701625409, 9949584403 [H-796842]

■ Wanted Cashier, Sales & Helpers M/F for reputed Sweet Store @ Vanasthalipuram,DSNR& Ameerpet. Ph : 8309792445, 9886998997. [H-796844]

■ Wanted Site Supervisors (Technical) Exp. In Civil or Interior Project Balanagar. Ph: 9959192349 Mail Id: vijayshamboinfrastructure@gmail.com [H-793417]

■ Wanted Female Telecallers, Freshers or Experienced. Fixed Salary. Good Incentives. Call: 9553800026, 9121599893 [H-797457]

**FACULTY TEACHERS**

■ Fresh/ Exp B.Ed/P.G/Deg. Teacher's 1-10 Class Sub: Maths, Phy & Bio, Eng, Social Telugu, Hindi, P.E.T, Art & Craft. St.Joseph Grammar School. Opp: KPHB, JNTU. Ph: 7013522831 [H-793731]

■ ST. PAUL'S High School, Hyderguda, Hyderabad-29 Wanted Trained Teachers (Pre-Primary, Middle & High School Classes) 1. Telugu, 2. Mathematics & General Science, 3. General Science & English 4. Social Studies & English 5. Biological Science 6. Physical Science 7. Kindergarten 8. Physical Education Teachers 9. English Language Lab. Hand Written application Passport Size Photograph, Xerox copies Certificates sent to the Principal before 30-04-2023. [HA-10734]

■ Wanted Pre-Primary, Primary to High School Teachers Joy High School, Opp: TKR Engg. College Meerpet, Send your Resumes through WhatsApp : 7680803231, 9052720023 [H-781413]

■ Wanted Teachers Nur to X: All Subject, Comp. Spoken Eng. PET, Ayas, Drivers, Receptionist. Megacity School, Hayath Nagar, Ph No.: 9000393885, 9346648486 [HA-10785]

■ Teachers Required to Teach all Subjects from Nursery to 10th Class. Kukatpally. Ph : 9848828953, 8500422622 [H-792869]

■ Wanted Teachers For Pre-primary & High school. Maths, social, Physics & Eng Subjects. SVR High School, Road no 12,B.Hills. Ph: 7032972345, 6305095499 [H-797569]

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



# పిడుగుపాటుకు రెండు గేదెలు మృతి


కేసారంలో మృతి చెందిన పాడి గేదె

షాబాద్: పిడుగుపాటుకు రెండు పాడి గేదెలు మృతి చెందాయి. మండల పరిధిలో వేర్వేరు చోట్ల ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. కేసారం గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి, తిర్మలాపూర్‌కు చెందిన నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే తమ వ్యసాయ పొలాల వద్ద పాడి గేదెలను కట్టివేశారు. రాత్రి వేళ ఈదురు గాలులతో వర్షం కురవడంతో పాటు పిడుగు పడటంతో రెండు పాడి గేదెలు మృతి చెందాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

**PUBLIC NOTICE**

General Public is hereby cautioned and informed that my client has entered Development Agreement with Landlords and Pattedars i.e. 1) KANDADA BRAHMANAND REDDY S/o Late K. YADI REDDY, 2) KANDADA CHANDRA SHEKAR REDDY, S/o Late K.YADI REDDY, 3) KANDADA SRINIVAS REDDY S/o Late K. YADI REDDY 4) KANDADA DAYANAND REDDY, S/o Late K. YADI REDDY and 5) MESINENI BHASKAR RAO S/o M. NARAYAN RAO property bearing Survey Nos. 303/[illegible], 303/[illegible]/1/2, 303/[illegible]/1/2, 303/[illegible]/1/1/2, 303/[illegible]/1/1/1 admeasuring Ac. 5-30 Guntas Situated at KONGARAKURDU-A Village, Maheshwaram Mandal, Kandukur Division Ranga Reddy Dist.

**And Bounded by as follows :**

EAST by : Land of Survey No. 304 WEST by: Land of Ravirala Shivar NORTH by: Land of Survey No. 327 SOUTH by: Neighbour's Land

Anybody having any objections or right title interest in the above mentioned property may approach along with proper claim proofs to the undersigned address within two weeks from date of this Public Notice. Thereafter no claims shall be entertained.

Sd/-
Satish Chander & B. Balanarsu
Advocates,
#3-4-370, Flat No. 301,
Annapurna's ASN Residency,
Barkatpura, Hyd - 27, Telangana
Ph : 98490 03520

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II, AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**

**OA NO 22 OF 2023.**

Between:
UNION BANK OF INDIA
(PEDDA AMBERPET BRANCH)
...APPLICANTS
AND
M/S TIRUMALA ENTERPRISES
....DEFENDANTS

To,
1.(D3). Puligilla Mallesh , S/o Puligilla Buchaiah, Aged: Major, Occ: Business, #H.NO.8-11, Dandumailaram (Vil) Ibrahimpatnam(M), RR.Dist-TS.
2.(D4). Narla Mallaiah S/o Not Known to Applicant, Aged: Major, Occ: Business #H.NO.8-11, Dandumailaram (Vil) Ibrahimpatnam(M), RR.Dist-TS.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

Please take the summons in the above OA No 22 OF 2023 filed by the applicant for recovery of money of Rs.27,99,861.19/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "SAKSHI" daily newspaper and posted the matter to 30.05.2023.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 30.05.2023 at 10.30 a.m. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day 21st of April, 2023.

(By order of the Court)
Signature of the Officer Authorised to Issue Summons

# ప్రేమ పేరుతో బాలిక కిడ్నాప్!

- కిడ్నాపర్‌ను అరెస్టు చేసిన బిహార్ పోలీసులు
- నేడు ఆ రాష్ట్రానికి తరలింపు



నిందితుడు రోషన్ కుమార్

**బంజారాహిల్స్:** ప్రేమ పేరుతో ఓ బాలికను హైదరాబాద్‌కు తీసుకొచ్చి రెండు నెలలుగా గుట్టు చప్పుడు కాకుండా మకాం వేసిన కిడ్నాపర్‌ను ఫోన్ డాటా ఆధారంగా బిహార్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని న్యాయస్థానంలో హాజరుపరిచారు. వివరాలివీ... బీహార్ రాష్ట్రం భగల్‌పూర్ జిల్లా షిద్రాయపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పవన్‌గామా గ్రామానికి చెందిన రోషన్‌కుమార్(20) గత ఫిబ్రవరిలో అదే ప్రాంతంలో నివసిస్తున్న బాలిక(17)ను ప్రేమ పేరుతో బలవంతంగా రాష్ట్రం దాటి హైదరాబాద్‌కు తీసొకొచ్చి ఫిలింనగర్‌లోని దీన్‌దయాల్‌నగర్ బస్తీలో ఓ గది అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. సమీపంలోని ఓ రెస్టారెంట్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తూ బీహార్ పోలీసులకు చిక్కకుండా మకాం పెట్టాడు. బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు షిద్రాయపూర్ పోలీసులు రోషన్‌కుమార్‌పై ఐపీసీ సెక్షన్ 363 (కిడ్నాప్), 366(ఏ) కిడ్నాప్ ఫర్ మ్యారేజ్, రెడ్ విత్ 34 కింద కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు. అక్కడ పోలీసులకు చిక్కకుండా నిందితుడు జాగ్రత్తలు తీసుకున్నా ఎట్టకేలకు ఫోన్ కాల్‌డేటా ఆధారంగా రెండు రోజుల క్రితమే నగరానికి చేరుకున్న బీహార్ పోలీసులు సెల్‌టవర్‌డంప్ తీసుకొని ఫిలింనగర్ బస్తీలను జల్లెడపట్టారు. శనివారం తెల్లవారుజామున దీన్‌దయాల్‌నగర్‌లోని ఓ గదిలో ఇద్దరినీ గుర్తించి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. షిద్రాయపూర్ పోలీసులు రోషన్‌కుమార్‌తో పాటు బాధిత బాలికను చట్టప్రకారం న్యాయస్థానంలో హాజరుపరిచిన అనంతరం బాధిత బాలికను తండ్రికి అప్పగించారు. నిందితుడిని ఆదివారం బీహార్‌కు తీసుకెళ్లనున్నట్లు ఏఎస్ఐ బబ్లూ కుమార్ తెలిపారు.

# ఘనంగా పౌరసేవల దినోత్సవం

**బంజారాహిల్స్:** జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో సివిల్ సర్వీసెస్ డేను ఘనంగా నిర్వహించారు. 86 మంది ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ (ఐఎస్ఎస్), 26 మంది ఇండియన్ ఎకనామిక్ సర్వీసెస్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జేఎన్‌టీయూ సోషల్ సైన్సెస్ మాజీ డీన్ ప్రొఫెసర్ అమితాబాద్ కుందూ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి 'ఎమర్జింగ్ ఇండియా -2047' అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సబ్ కా సాత్ సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్, అనే మంత్రాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకుని 21వ శతాబ్దంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి అధికారి బాధ్యతగా తమ విధులు నిర్వహిస్తే దేశ భవిష్యత్తు వెలుగులీనుతుందన్నారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ఆర్‌డీ డీజీ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.



ఎంసీహెచ్ఆర్‌డీలో పౌరసేవల దినోత్సవంలో పాల్గొన్న ప్రొఫెసర్ అమితాబ్ కుందూ

# జనం సొమ్మే.. పోతేపోనీ!

**ఏటీఎంలు 'నింపడం'లో అంతులేని నిర్లక్ష్యం**

- నగదు నిర్వహణలోనూ ఎన్నో లోపాలు
- ప్రైవేట్ వ్యక్తుల చేతిలో రూ.కోట్ల నగదు
- అనువుగా మార్చుకుంటున్న కస్టోడియన్లు
- పదేపదే సిటీలో ఉదంతాలు, కేసులు నమోదు
- ఇటీవల రూ.92 లక్షలు కాజేసిన 'సీఎంఎస్ కస్టోడియన్లు'



**సాక్షి, సిటీబ్యూరో:** ఏటీఎం కేంద్రాల్లోని మిషన్లలో నింపే డబ్బు బ్యాంకులది..అంటే ప్రజల సొమ్ము. అయితే దీని నిర్వహణలో మాత్రం అటు బ్యాంకులు, ఇటు కాంట్రాక్టు తీసుకున్న ఏజెన్సీలు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. ఫలితంగా లోపభూయిష్టంగా మారిన ఏటీఎంలు అక్రమార్కులకు, నేరగాళ్లకు కల్పతరువులుగా మారుతున్నాయి. నగరంలో వెలుగులోకి వచ్చిన కుంభకోణాలే దీనికి నిదర్శనం. కస్టోడియన్లు రూ.రూ.16.85 కోట్లు కాజేసిన కేసులు గడిచిన కొన్నేళ్లల్లో సిటీలో నమోదయ్యాయి. తాజాగా సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ లిమిటెడ్‌లో పని చేస్తున్న ఇద్దరు కస్టోడియన్లు రూ.92.87 లక్షలు కాజేయడంపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు.

**నగదు భర్తీ బాధ్యతలు 'ప్రైవేట్' చేతిలో...**

ప్రతి బ్యాంకు తమ ఏటీఎంలలో నగదును నింపే బాధ్యతల్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నాయి. అవి కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగులను నియమించుకుంటున్నాయి. వీరిలో కస్టోడియన్లు నగదు భద్రపరిచే కేంద్రాల నుంచి రూ.కోట్లు తమ సంస్థల వాహనాల్లో తరలించే టీమ్ సభ్యులకు నేతృత్వం వహిస్తారు. ఏటీఎం మిషన్ తెరిచే పాస్‌వర్డ్స్ కూడా వీరివద్దే ఉంటాయి. ఏ ఏటీఎం కేంద్రంలో ఎప్పుడు, ఎంత నిపారన్నది ఈ కాంట్రాక్టులు నిర్వహిస్తున్న సంస్థల్లో కస్టోడియన్లు, పని చేసే ఉద్యోగులు రికార్డుల్లో రాసిందే బ్యాంకులకు ఆధారం. ఈ తరహా ఉద్యోగుల కార్యకలాపాలపై ఏమాత్రం నిఘా సైతం ఉండట్లేదు. ఓ బృందం ఎంత మొత్తం తీసుకుని బయలుదేరుతోంది, తిరిగి ఎంత మొత్తం తీసుకువస్తోంది అనే అంశాలు సాంకేతికంగా గుర్తించలేరు. ఏటీఎం మిషన్‌లో ఎంత డబ్బు పెట్టారనే దానికీ వీరు రాసే లెక్కలే ఆధారం.

**వాళ్లు తెరిచినా వీళ్లు గుర్తించలేరు...**

ఏటీఎం కేంద్రాల్లో నగదు నింపిన కస్టోడియన్లు మళ్లీ వెళ్లి ఏటీఎంలను ఓపెన్ చేసినా గుర్తించే పరిజ్ఞానం నగదు నింపే సంస్థల వద్ద ఉండట్లేదు. ఈ కారణంగానే ఏటీఎంల్లో అవసరమైనంతా డిపాజిట్ చేశామంటూ చెప్తున్న కస్టోడియన్లు ఏళ్ల పాటు గోల్‌మాల్‌కు పాల్పడుతూ రూ.లక్షలు, రూ.కోట్లు కాజేస్తున్నా గుర్తించలేకపోతున్నాయి. అప్పుడప్పుడు జరిగే ఆడిటింగ్‌లో అసలు విషయం బయటకు వచ్చినా పోలీసులకు ఫిర్యాదు చేయకుండా అంతర్గత విచారణతో జాప్యం చేయడంతో నిందితులు ఎస్కేప్ అవుతున్నారు. అతికష్టమ్మీద వాళ్లు దొరికినా రికవరీలు తగ్గిపోతున్నాయి. గడిచిన కొన్ని ఏళ్ల కాలంలో నమోదైన కేసుల్ని దర్యాప్తు చేసిన హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అనేక సంస్థాగతమైన లోపాలను గుర్తించారు. దీనిపై నివేదికలు ఇచ్చినా, నిరోధానికి చర్యలు సూచించినా ఆయా సంస్థలు, బ్యాంకులు పట్టించుకోవట్లేదు.

**నగరంలో వెలుగులోకి వచ్చిన స్కాములు...**

ఏటీఎం కేంద్రాల్లో నింపాల్సిన నదును కాజేసిన కస్టోడియన్ల ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ఈ తరహా ఫ్రాడ్స్ తెలుగు రాష్ట్రాల్లో తరచుగా వెలుగుచూస్తున్నాయి. ఒక్క నగరంలోనే రూ.16.85 కోట్ల కుంభకోణాలు వెలుగులోకి వచ్చాయి. ఇలా ప్రజాధనం దుండగుల పాలవుతున్నా ఆయా బ్యాంకులు మాత్రం పట్టించుకోవట్లేదు.

**సీసీఎస్ పోలీసులు కేసులు నమోదు చేసిన స్కాముల్లో కొన్ని ఇలా..**

- సీఎంఎస్‌లో రూ.2.6 కోట్లు
- ఆర్బీఐ సంస్థలో రూ.9.98 కోట్లు
- ట్రాన్స్ ట్రెజర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.1.88 కోట్లు
- బీటీఐ పేమెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.1.23 కోట్లు
- రైటర్ బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో రూ.23.32 లక్షలు
- సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ లిమిటెడ్‌లో రూ.92.87 లక్షలు

## 'సాహితీ' మోసాలపై సీబీఐ విచారణ జరపాలి

**బాధితుల సంఘం డిమాండ్**

**పంజగుట్ట:** సాహితీ ఇన్‌ఫ్రాటెక్ మోసంపై వెంటనే సీబీఐచే విచారణ జరిపించాలని 'సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా బాధితుల సంఘం' ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యాయవాది సుంకరి నరేష్, బాధితులు రాఘవేంద్ర, కవిత, శివాజీ, కేదర్‌నాథ్‌లు మాట్లాడుతూ అమీన్‌పూర్‌లో సాహితీ సర్వాని ఎలైట్ పేరుతో మొత్తం 23 ఎకరాల్లో 32 అంతస్థుల టవర్లు నిర్మిస్తున్నట్లు ప్రచారం చేసి, ప్రీలాంచ్‌గా బుకింగ్ పేరిట ఒక్కొక్కరి నుంచి రూ.35 లక్షల నుండి రూ.65 లక్షల వరకు వసూలు చేశారని, ఆ తర్వాత చేతులెత్తేశారని ఆరోపించారు. 2019లో కట్టిన వారికి 2022లో పని పూర్తి చేసిస్తామని ఎమ్ఓయూ చేశారని, చేయని పక్షంలో 15 శాతం వడ్డీతో తిరిగి ఇస్తామని పొందుపర్చారన్నారు. కాని 2022లో చూసినా ఎలాంటి పనులు ప్రారంభంకాలేదని చెప్పారు. వారు తిరిగి ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అయ్యాయన్నారు. 2022 ఆగస్టులో తాము సీసీఎస్‌లో కేసు వేశామని, కేవలం లక్ష్మీనారాయణను ఒక్కడినే అరెస్టు చేశారని అతను కూడా బెయిల్‌పై బయటకు వచ్చాడని తెలిపారు. తాము సుమారు 2 వేల మంది బాధితులం ఉండగా, రూ.1500 కోట్ల భారీ స్కాం జరిగితే ఇప్పటివకు ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ఈ మోసంపై సీబీఐచే విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇందిరా పార్కు వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు.

## క్లుప్తంగా

### నేడు నూతన కమిటీ ఎన్నిక

**రాజేంద్రనగర్:** బుద్వేల్ శివాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోనున్నట్లు కమిటీ చైర్మన్ మజ్జిగ అశోక్‌యాదవ్ తెలిపారు. ఉదయం 11 గంటలకు దేవాలయ ఆవరణలో సభ్యులను ఎన్నుకుంటామన్నారు .

### జలమండలి సిబ్బందికి ప్రమోషన్లు

**మణికొండ:** జలమండలి ఉద్యోగులకు పదోన్నతులు లభించాయి. ఉస్మాన్‌సాగర్ సెక్షన్‌లో జీపీఈలుగా పనిచేస్తున్న కృష్ణ, ఎం. కృష్ణారెడ్డి, డి.బాలరాజు, ఎం.చంద్రశేఖర్, ఎల్. రాంచంద్రారెడ్డి, జి.రమాదేవిలకు ఎస్‌పీఈలుగా పదోన్నతులు వచ్చాయి. వారిని తోటి ఉద్యోగులు, అధికారులు, యూనియన్‌ల నాయకులు శనివారం అభినందించారు.

### స్వరార్చన.. నృత్యార్చన



**మాదాపూర్:** మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో నిర్వహిస్తున్న అన్నమయ్య స్వరార్చనలో భాగంగా శనివారం నృత్య గణేశ భరత నాట్య సంస్థ గురువు యం.లలిత వినోద్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఇచ్చారు. కళాకారులు జ్యోతిక, త్వతీత, ధనశ్రీ, సుష్మిత, ఇషిఖ, సూర్యభద్ర బేహరా, అశ్రిత కోవలి, భానుశ్రీ, లిఖితారెడ్డి, యస్.వర్షిణి, నివాసిణి గుప్తా, దీక్షిత, తమన్వి, విశ్లేష, తులసిభవాని, తనుశ్రీ,, సితారలు పాల్గొన్నారు.అలాగే గరుడ గమన, కొమ్మలాల, నవరసములది, తారక మంత్రము సంకీర్తనలతో అలరించారు.

### పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**గోల్కొండ:** 20 ఏళ్ల క్రితం ఒకచోట చదువుకున్న విద్యార్థులు మళ్లీ కలుసుకున్నారు. గుడిమల్కాపూర్‌లోని సెయింట్ మేరీస్ -1999 బ్యాచ్ విద్యార్థులు శనివారం కలుసుకున్నారు. ఈ సమ్మేళనానికి తమకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఆహ్వానించారు. వారితో తమ అనుబంధాన్ని ఆత్మీయతను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అంబటి కృష్ణ, మధు, దివ్య, వినోద్, బాలరాజ్ తదితరులున్నారు.

### మే 9న త్రయోదశి ఆలయంలో భజన పోటీలు

**నాంపల్లి:** నక్క వెంకటమ్మయాదవ్, నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 9న హయత్‌నగర్‌లోని ఆటోనగర్ ద్వారకానగర్ కాలనీ త్రయోదశి ఆలయంలో భజన పోటీలు-2023 పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నక్క శ్రీనివాస్‌యాదవ్, బడేసాబ్ వెల్లడించారు. ఈ మేరకు భజన పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను మాసబ్‌ట్యాంక్‌లోని నఫీస్ రెసిడెన్సీలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి ఆవిష్కరించారు. నక్కా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ పోటీల్లో పాల్గొనదలచిన భజన బృందాలు మే 3వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 99482 41188, 91606 07662లలో సంప్రదించాలని సూచించారు.

# ముగిసిన రంజాన్ మార్కెట్

**చార్మినార్:** పాతబస్తీలో నెల రోజుల పాటు కొనసాగిన రంజాన్ మార్కెట్ ముగిసింది. శనివారం రంజాన్ పండగ కావడంతో రంజాన్ మార్కెట్ కొనసాగిన ప్రధాన రోడ్లు బోసిపోయి ఖాళీగా కనిపించాయి. మదీనా నుంచి మక్కా మసీదు వరకు గల ప్రధాన రోడ్డులో నెల రోజులుగా రంజాన్ మార్కెట్ కొనసాగింది. ప్రతిరోజూ ప్రజలు తమకు అవసరమైన వస్తువులను ఖరీదు చేయడానికి నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా పాతబస్తీకి రావడంతో చార్మినార్ పరిసరాలు కిటకిటలాడాయి. ఇలా నెల రోజుల పాటు కొనసాగిన రంజాన్ మార్కెట్ ఈద్-ఉల్-ఫితర్ పండగతో ముగిసింది.



బోసిపోయిన చార్‌కమాన్-చార్మినార్ రోడ్డు

# సమన్వయంతోనే సమస్యల పరిష్కారం



నానక్‌రాంగూడలో సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

- నానక్‌రాంగూడలో పబ్లిక్ కాంటాక్ట్

**రాయదుర్గం:** ప్రజలు, ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయంతోనే సమస్యలు పరిష్కారానికి నోచు కుంటాయని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని నానక్‌రాం గూడలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ పబ్లిక్ గ్రీవెన్స్ డిస్పోజల్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, అధికారులతో ముఖాముఖి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు నోట్ చేసుకుంటూ వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ సురేష్, జలమండలి మేనేజర్ నరేందర్‌రెడ్డి, ఎల్ఓ కృష్ణ, వర్క్ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, సిబ్బంది కిష్టయ్య, శ్రీనివాస్, సుమన్, మహేందర్ నాయకులు కై లాష్‌సింగ్, ముత్యంరెడ్డి, శివసింగ్, యాదగిరి, మల్లేష్, అరుణ్‌గౌడ్, గోపాల్, కవిత, మహేందర్, సత్యనారాయణసింగ్ ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌పై కేసు

**శంషాబాద్ రూరల్:** పట్టా భూమి చుట్టూ చేపట్టిన ప్రీకాస్ట్ పనులను అడ్డుకున్న సర్పంచ్, అతడి అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దతూప్రలో నందకిషోర్ కుటుంబ సభ్యుల పేరిట 33 గుంటల పట్టా భూమి ఉంది. గ్రామానికి ఆనుకుని ఉన్న ఈ భూమిలో గతంలో ప్రభుత్వ పాఠశాల భవనం ఉండేది. పాఠశాలను వేరే చోటకు మార్చారు. అయితే పట్టా భూమిపై కోర్టు నుంచి హక్కుల పొందిన యజమానులు ఇటీవల అక్కడ ప్రీకాస్ట్ పనులు చేపట్టారు. ఈ పనులకు పంచాయతీ నుంచి అనుమతి లేదని, అనుమతి కావాలంటే డబ్బు లేదా కొంత స్థలం ఇవ్వాలని సర్పంచ్ చిటికెల వెంకటయ్య డిమాండ్ చేశాడన్నారు. పనులను అడ్డుకోవడంతో బాధితుల ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు.

## మూడోసారి ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల శ్రీధర్

**రాజేంద్రనగర్:** గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శిగా బుద్వేల్‌కు చెందిన పెండ్యాల శ్రీధర్ నియమితులయ్యారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రేటర్ రజక అభివృద్ధి సంస్థ నూతన కమిటీని చైర్మన్ నర్సింహ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారన్నారు. వరుసగా తనకు మూడో సారి ప్రధాన కార్యదర్శిగా అవకాశం లభించిందన్నారు. దోభీఘాట్‌ల అభివృద్ధికి కృషి చేస్తానని, రజకులకు రావాల్సిన పథకాలపై అధికారులతో చర్చించి వచ్చేలా చూస్తానన్నారు.

## ఘనంగా వరల్డ్ ఎర్త్‌డే



**గోల్కొండ:** షేక్‌పేట్‌లోని జి. నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం వరల్డ్ ఎర్త్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకుల సహకారంతో వరల్డ్ ఎర్త్‌డే ప్రాముఖ్యత గురించి ఎల్ఈడీ డిస్‌ప్లే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని న్యూఢిల్లీకి చెందిన ఎనర్జీ స్వరాజ్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి తాము కళాశాల పరిసరాల్లో ఉన్న పాఠశాలలు, కాలనీ సంక్షేమ సంఘాలతో పాటు విద్యార్థులను కూడా ఆహ్వానించామన్నారు. దీనివల్ల ధరిత్రి పరిరక్షణకు తామిచ్చే సందేశం ప్రతిఒక్కరికీ చేరుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెట్లకు ప్రత్యేక శిక్షణ

**మియాపూర్ :** రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెట్లు మరింతగా రాణించేందుకు తగిన ప్రోత్సాహం అందిస్తామని రంగారెడ్డి జిల్లా మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్‌కుమార్ పేర్కొన్నారు. హర్యానా రాష్ట్రం కురుక్షేత్రలో ఫిబ్రవరి 16 నుండి 19 వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ మాస్టర్ అథ్లెట్లో ప్రతిభ కనబరిచిన వారిని చందానగర్ హుడా కాలనీలో ఓ కార్యక్రమంలో సన్మానించి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా అథ్లెట్లకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ సురేందర్, అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, సభ్యులు ఏసురత్నం, బాల్‌రాజ్, శివలీల పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం



ఎరువుల కేంద్రం వద్ద మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్‌లు

**మణికొండ:** మున్సిపాలిటీ పరిధిలో ప్రతి రోజు ఉత్పత్తి అవుతున్న తడి చెత్తతో సేంద్రియ ఎరువులను తయారు చేసి నామ మాత్రపు ధరకు తిరిగి ప్రజలకు విక్రయించే కేంద్రాన్ని మణికొండ మున్సిపాలిటీలో శనివారం సాయంత్రం ప్రారంభించారు. అలకాపూర్ టౌన్‌షిప్‌లోని నేతాజి పార్కులో ఎరువుల కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్‌ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వచ్చే తడి చెత్తతో సేంద్రియ ఎరువులు, దేవాలయాల నుంచి వచ్చే పూలతో ధూప్ స్టిక్‌ల అమ్మకాలు చేపడుతున్నామన్నారు. ప్రజలు మొక్కలకు అవసరమయ్యే సేంద్రియ ఎరువులను కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. ఫల్గుణ్‌కుమార్, వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు శ్రీకాంత్‌స్వామి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

**రాచకొండ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ**

**హిమాయత్‌నగర్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని రాచకొండ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ గౌడ విద్యార్థులకు సూచించారు. హిమాయత్‌నగర్‌లోని గౌడ హాస్టల్లో అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ అధ్యక్షతన శుక్రవారం రాత్రి నిర్వహించిన హాస్టల్ డే కార్యక్రమానికి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ..తొలిరోజుల్లో మొక్కగా నాటిన ఈ గౌడ హాస్టల్ నేడు మహావృక్షంగా ఎదిగి ఎందరో విద్యార్థులకు విద్యను అందిస్తుందన్నారు. అంతిమ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరంభాన్ని ప్రారంభిస్తే ప్రతి ఒక్కరూ విజయ తీరాలకు చేరుతారన్నారు. కాలం చాలా విలువైనదని, వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హాస్టల్ అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావు అందిస్తున్న సేవలు అభినందనీయన్నారు. అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే తన ధ్యేయమన్నారు. అన్ని వసతులు అందించామని, ఉద్యోగాలు సాధించి హాస్టల్‌కు, మీ తల్లిదండ్రులకి మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యక్షులు బింగి గణేష్ గౌడ్, రంగ కష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి లింగాల జ్ఞానేశ్వర్ గౌడ్ , కోశాధికారి సోమా శైలజ గౌడ్ , సంయుక్త కార్యదర్శులు టి.వి.రాజుగౌడ్, స్వప్న గౌడ్, ఎంసీ మెంబెర్స్ ప్రభు గౌడ్, ప్రతాప్ లింగం గౌడ్, ఎం.అశోక్ గౌడ్, విక్రమ్ గౌడ్, హాస్టల్ జీవిత కాల సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



హాస్టల్ డే సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సత్యనారాయణ, పల్లె లక్ష్మణరావు గౌడ్

# శంకర్ సామాజిక సేవలు యువతకు స్ఫూర్తి: గోరటి



చేవూరి శంకర్‌ను సన్మానిస్తున్న గోరటి వెంకన్న

**చంపాపేట:** మదర్ థెరీసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చేవూరి శంకర్ అందిస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్సీ, ప్రముఖ కవి గోరటి వెంకన్న అన్నారు. శనివారం బీఎన్‌రెడ్డి డివిజన్ వైదేహీనగర్ కాలనీలో ఆకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శంకర్ అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కరోనా కష్ట కాలంలో శంకర్ మదర్ పలు సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజలలో వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారని, తన స్వంత వాహనం పై కాలనీ వాసులను వ్యాక్సిన్ కేంద్రాలకు తరలించారని గుర్తుచేశారు. ఇప్పటికీ కరోనా ముప్పు తొలగిపోలేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా చేవూరి శంకర్‌ను ఆయన ఆకృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుధాకర్‌తో కలసి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. కోయి కోటేశ్వరరావు, టీవీ సీరియల్ నటుడు బీడీఎల్ సత్యనారాయణ, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# సమున్నత భారత్ కోసం ప్రధాని మోదీ కృషి

**ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**అల్వాల్:** ఆకలి కేకలు లేని, ఆత్మహత్యలు లేని భారతదేశం కోసం నరేంద్రమోదీ పనిచేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. నేరేడ్‌మెట్‌లోని సరస్వతి ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి 'కాన్స్‌ప్రసీ అగైనెస్ట్ భారత్-హౌ టూ కౌంటర్' అనే అంశంపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ పాలసీలు, స్కీంలు అన్ని ప్రజల కోసమే ఉంటాయి తప్ప ఓట్ల కోసం కాదన్నారు. అది మెచ్చే 303 సీట్లు దేశ ప్రజలు ఇచ్చారన్నారు. బీజేపీ ఒక వర్గానికి కొమ్ము కాస్తుందన్న భావన పోయిందన్నారు. నరేంద్రమోదీ గొప్పతనాన్ని మసక పరిచే ప్రయత్నం కొందరు చేస్తున్నారన్నారు. గుజరాత్ అల్లర్లు తెర మీదకు తెస్తున్నారన్నారు. మనం అప్రమత్తంగా ఉండాలన్నారు. సమాజాన్ని చైతన్య పరచాలన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో కుటుంబ పాలనతో ప్రజాస్వామ్యాన్ని చెరబడుతున్నారని ఈటల దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ ప్రధానిని అసెంబ్లీ వేదికగా వ్యక్తిగతంగా విమర్శించడం మంచి సంప్రదాయం కాదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం మీద విశ్వాసం సన్నగిల్లుతోందన్నారు. తెలంగాణ గడ్డ మీద జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరిస్తామన్నారు. కాషాయం జెండా ఎగరవేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాంచందర్‌రావు, సీనియర్ జర్నలిస్టు రాకా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

# రంజాన్ వేడుకల్లో సినీ ప్రముఖులు





రంజాన్ పండుగ నేపథ్యంలో బంజారాహిల్స్‌లో సినీ నటి సౌమ్య జాను ఏర్పాటు చేసిన వేడుకల్లో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సినీ నటులు బాలాజీ మధుమిత దంపతులు, నందిని రాయ్, అశ్విని శ్రీ, రితికా, అలేఖ్య, శ్రావన్ రాఘవేంద్ర, కుమనన్ సేతు రామణ్, శ్రీధర్ రావు, క్రిష్ బండిపల్లి, జబర్దస్త్ ఫణి, మహేష్, బిగ్ బాస్ జెస్సీ, సినీ నిర్మాత సతీష్ తదితర సినీ, రాజకీయ, వ్యాపార, వైద్య రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి సౌమ్య జాను మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకని, నగరంలోని సోదర భావానికి ప్రతీకగా ఈ వేడుకలు జరగడం సంతోషంగా ఉందని తెలిపారు. – సాక్షి, సిటీబ్యూరో